క్లుప్తంగా

ఉత్తమ సేవలకు అవార్డు ప్రదానం


అవార్డు అందుకుంటున్న అరుణప్రభంజన్

మానకొండూర్‌రూరల్: సమాజానికి సేవలందిస్తున్న వివిధ స్వచ్ఛంద సంఘాలను మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ గుర్తించింది. సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించింది. హైదరాబాద్‌కు చెందిన సుంకు బాలచంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభయ స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్, మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఆరెల్లి అరుణప్రభంజన్ ప్రజలకు చేసిన సేవలను గుర్తించి, రూరల్‌డెవలప్‌మెంట్, సాంఘికసేవలకు అంతర్జాతీయ బహుమతి ప్రదానం చేశారు. ఈకార్యక్రమలో నిర్వాహకులు దినేశ్, సుజాత, యూనియన్ మాజీ పార్మర్ మినిస్టర్, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, లూర్దు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన


మ్యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో వ్యవసాయం, పంటలపై మల్లారెడ్డి యూనివర్సిటీ హైదరాబాద్ అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు అధ్యయనం చేశారు. పీఆర్ఏ(పార్టిస్పేటరీ రూరల్ అప్రైజల్) మ్యాప్ ద్వారా గ్రామంలో వనరులు, సమస్యలపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ మహేశ్, విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన సేవాసమితి సభ్యులకు సన్మానం


సభ్యులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి(బొమ్మల గుడి) దేవాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదానం కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈసందర్భగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంగళవారం కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ... భగవంతుడి సన్నిధిలో పేదలు, అనాథలకు నిత్యం 150 మంది వరకు అన్నదానం చేస్తున్న సేవ గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సుంకరి రమేశ్, ఎండీ సలీం, ఎగ్గని శ్రీనివాస్, కాగితం శ్రీనివాస్, పనికెల శ్రీకాంత్, సేవా సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వేరే చోటుకు మార్చాలి

చొప్పదండి: పట్టణంలోని సాయిబాబా గుడి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వేరే చోటుకు మార్చాలని పలువురు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్‌రావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు, భక్తులకు ఇబ్బందిగా ఉన్నందున తరలించాలని కోరారు. కార్యక్రమంలో తాడూరి శివకృష్ణ, తొర్తి శ్రీనివాస్, జాగిరి సాయిగణేశ్, అనుమాండ్ల కోటేశ్, గంగు సంపత్, బొడిగె శ్రీకాంత్ లున్నారు. బీజేవైఎం నాయకులు వైన్‌షాపు మార్చాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌కు వినతి పత్రం అందించారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామానికి చెందిన ఎండీ వలీపాషా ఇంటిని ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మిరుగులు వస్తున్నాయని, వర్షాలు పడే సమయంలో ఆందోళన చెందుతున్నామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, ట్రాన్స్‌ఫార్మను అక్కడి నుంచి తొలగించాలని వాపోతున్నాడు.

చీకటి పడ్డాకే ఇంటికి..

- సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు
- ఇళ్లకు ఆలస్యంగా చేరుకుంటున్న వైనం
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు, తల్లిదండ్రుల ఆందోళన


రహదారిపై బస్సుల కోసం వేచి చూస్తున్న విద్యార్థినులు

మానకొండూర్: సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో మండలంలోని పోచంపల్లి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం స్కూల్ వెళ్లాలన్నా, సాయంత్రం ఇంటికి చేరుకోవాలన్నా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సమయానికి నడిపేలా చూడాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదు.

విద్యార్థుల ఇబ్బందులు

మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్లో 700 వందల మంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు ఉదయం బయలుదేరి వెళ్తున్న, ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో పాఠశాల ప్రారంభమైన అర్ధగంటకు ఆలస్యంగా చేరుకుంటున్నారు. అలాగే సాయంత్రం వేళ కూడా ఆలస్యంగానే విద్యార్థులు ఇళ్లకు చేరుకుంటున్నారు. చీకటి పడ్డాకే విద్యార్థులు ఇళ్లకు వస్తుండటంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్య తీరేదెన్నడో...

పోచంపల్లి మోడల్ స్కూల్ జమ్మికుంట కరీంనగర్ ప్రధాన రూటులోనే ఉన్నా విద్యార్థులు మాత్రం సమయానికి స్కూల్, ఇంటికి చేరుకోవడం లేదు. ఆర్టీసీ బస్సులు ఉదయం, సాయంత్రం వేళ రద్దీగా వెళ్తుండటంతో ఆర్టీసీ డ్రైవర్లు మోడల్ స్కూల్ వద్ద బస్సులు నిలపడం లేదు. దీంతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం చీకటి పడ్డాకే స్కూల్ వద్ద బస్సులు ఆగుతున్నాయని, ఇంటికి చేరుకునే వరకూ రాత్రి అవుతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



బస్సులు సమయానికి రావడం లేదని, వచ్చినా ఆపకుండా వెళ్తున్నాయని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. సమయానికి బస్సులు వచ్చేలా చూడాలి, విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా బస్సుల్లో ఎక్కించుకొని గమ్యస్థానాలకు చేర్చాలి.

– అర్చనప్రియదర్శిని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

బస్సులు ఆపడం లేదు



ఉదయం ఎలాగోలా పాఠశాలకు వెళ్తున్నాం. సాయంత్రం వేళ రహదారి వద్దకు వెళ్లి బస్సులు ఆపుతున్నా, ఆపడం లేదు. వెనుక ఇంకో బస్సు ఖాళీగా వస్తుందని, అందులో రండి అంటూ ఆపకుండా వెళ్తున్నారు. చీకటి పడ్డాక ఇంటికి చేరుకుంటున్నాం, అమ్మానాన్నలు ఎదురుచూస్తున్నారు. – గట్టు సౌమ్య, విద్యార్థిని

వేచి చూస్తున్నాం



పాఠశాల సమయానికి, పాఠశాల ముగిసేసరికి విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉండేలా, అదే విధంగా ఆపేలా చూడాలి. సాయంత్రం వేళ ముందుగా వచ్చిన బస్సులు ఆగకుండా పోతున్నాయి. స్కూల్ ముగిశాక బస్సుల కోసం చాలా సమయం వేచి చూస్తున్నాం. –సాంబ రేష్మ, విద్యార్థిని

ఇబ్బంది పడుతున్నాం



రోజు పాఠశాలకు ఆలస్యంగానే వెళ్లాల్సి వస్తోంది. సమయానికి ఒక్క బస్సు రావడం లేదదు. ఒకవేళ వచ్చిన ఆపకుండా పోతున్నాయి. ఒక్కోసారి ఆటోలో వెళ్లాల్సి వస్తోంది. సాయంత్రం అయితే చాలా ఇబ్బంది పడుతున్నాం. సంబంధిత అధికారులు స్పందించాలి.

– సంద్ర సుజన, విద్యార్థిని

బస్సుల సంఖ్య పెంచాలి



ప్రతిరోజు ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదు. ఒకవేళ వచ్చిన రద్దీగా ఉందని బస్సులు ఆపడం లేదు. క్లాస్‌లు నడుస్తున్న సమయంలోనే పాఠశాలకు చేరుకుంటున్నాం. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి.

– బండ శ్రీజ, విద్యార్థిని

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని కలిసిన నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

వీణవంక: హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్‌రెడ్డిని మండలంలోని బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కుల రవీందర్‌రావు, గొర్రె రాజమౌళి, గొట్టిముక్కుల రాజేశ్వర్‌రావు, కొక్కిరాల శ్రీనివాస్‌రావు మంగళవారం కలిసి సన్మానించారు. బేతిగల్ గ్రామంలో పార్టీ మెజార్టీ ఓట్లు సాధించడం పట్ల కౌశిక్‌రెడ్డి అభినందించారు. రాబోయే వివిధ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలుపొందాలని కౌశిక్‌రెడ్డి సూచించారని తెలిపారు.

హుజూరాబాద్: పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌కు వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకలు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. దీంతో ఫంక్షన్ హాల్ కిటకిటలాడింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఓటేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ , మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యంరాజు, కృష్ణ, రమాదేవి, సుశీల, నాయకులు శాంతన్‌రెడ్డి, వడ్లూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చివరిమడి వరకు సాగునీరందిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రెండేళ్ల క్రితం గండిపడిన గంగాధర ఎల్లమ్మ చెరువును మంగళవారం అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... రెండేళ్లుగా చెరువుకట్ట మరమ్మతు చేయకపోవడంతో రైతులు నాలుగు పంటలు నష్టపోయారన్నారు. త్వరగా కట్ట మరమ్మతు పనులు పూర్తి చేయాలని, ఎల్లంపల్లి నీటిని నారాయణపూర్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేయాలని అధికారులకు సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని యాసంగి పంటలకు నీరందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈ శ్రీనివాస్‌గుప్తా, డీఈఈ శ్రీనివాస్, నాయకులు పుల్కం నర్సయ్య, పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, తోట మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, పడాల రాజన్న, రామిడి రాజిరెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, తాళ్ల అంజయ్య, వేముల భాస్కర్, యగ్నేశ్ తదితరులు ఉన్నారు.

విప్లవాత్మక మార్పుకు శ్రీకారం

రామడుగు: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని కొక్కెరకుంట, గొండ్లపల్లి, రుద్రారం, రంగసాయిపల్లి, దత్తోజీపేట, లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి, గుండి గ్రామాల్లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. పథకంతో మహిళలు బస్సుల్లో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి గ్యారంటీని అమలు చేస్తామన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించామని, మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, నాయకులు బొమ్మరవేణి తిరుపతి, కోల రమేశ్, జువ్వాజి హరీశ్, సాధు పద్మ, బండ అజయ్, శేఖర్, ప్రభాకర్, ఉప్పుల అంజనీప్రసాద్, శంకర్, సుధాకర్, శ్రీనివాస్, హన్మంత్, నర్సింగ్‌బాబు, యామ కిశోర్ ఉన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

చొప్పదండి: యాసంగి సాగుకు ఎస్సారెస్పీ నీటిని తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని చొప్పదండి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుర్రం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి, అన్నెడి సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం భూంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ మొక్కజొన్న విత్తేందుకు అనువైన సమయమని, ఇప్పటికే రైతులు వరి, మొక్కజొన్నతోపాటు ఇతర పంటలను సాగుచేస్తున్నందున వెంటనే ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసేందుకు అధికారులు, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని సూచించారు.

జీడీఎస్ ఉద్యోగుల సమ్మె


తపాలా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

హుజూరాబాద్: పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట జీడీఎస్ ఉద్యోగుల మంగళవారం నిరవధిక సమ్మెకు దిగారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎనిమిది గంటల పనితో పాటు పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ ఒత్తిడి భారం తగ్గించాలని కోరారు. న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

నేటి నుంచి చెక్కుల పంపిణీ

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం నుంచి పంపిణీ చేయనున్నామని తహసీల్దార్ నరేందర్ తెలిపారు. మంగళవారం చిగురుమామిడిలో మాట్లాడారు. 14 గ్రామాలకు చెందిన 46 మందికి చెక్కులు అందించనున్నామని చెప్పారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు గ్రామాల్లోనే స్థానిక ప్రజాప్రతినిధులతో పంపిణీ చేయాలన్నారు. ఆర్ఐలు విధిగా గ్రామాల్లో పాల్గొంటారని తెలిపారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

కరీంనగర్: జిల్లావ్యాప్తంగా ఆటో, టాటా ఏసీ, టాక్సీ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని, దాదాపు 50వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఉపాధికి గండి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలమ్ముకునే పరిస్థితి నెలకొందని, నెలకు రూ.15 వేల జీవనభృతి, 10లక్షల ప్రమాద బీమా కల్పించాలన్నారు.

ఉపాధిహామీ గ్రామసభలు

కరీంనగర్‌రూరల్: చెర్లభూత్కూర్, బొమ్మకల్, గోపాల్‌పూర్, చామనపల్లి, మందులపల్లి గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. పథకం పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామసభల్లో చదివి విన్పించారు. సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బుర్ర తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్ వాయిజ్, హిదైతుల్లా, ప్రభాకర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పీవీ జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలి


శుభాకాంక్షలు తెలుపుతున్న జేఏసీ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి సోమవారం రాత్రి రాగా హుజూరాబాద్ జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అంశాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఏర్పాటు కోసం కార్యాచరణ రూపొందించటానికి కృషి చేసి పూర్తి సహకారం అందించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాడిశెట్టి వెంకటరాజం, పలకల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం, ఆలేటి రవీందర్, తాటిపల్లి రాజన్న, డాక్టర్ తడికమళ్ల శేఖర్, రామ్ రాజేశ్వర్, రామ్ సారయ్య, బత్తుల రాజలింగం, ఈదులకంటి రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

లలితాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం


ఎన్నికైన సభ్యులు

మానకొండూర్: మండలంలోని లలితాపూర్‌లో మంగళవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామశాఖ ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా పొలవేని రామయల్లు, ఉపాధ్యక్షుడిగా పొలవేని రాజయ్య, కార్యదర్శిగా బల్ల కిష్టయ్య, సంఘం డైరెక్టర్లుగా పొలవేని రాయలింగు, బల్ల అంజి, పొలవేని ప్రభాకర్, శ్రీనివాస్, సమ్మయ్య, తిరుపతి ఎన్నికయ్యారు.

ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడిగా శంకర్

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో ఆదర్శ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా కాటం శంకర్ ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షులుగా తమ్మడి లక్ష్మణ్, తమ్మడి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా గొల్ల గట్టయ్య, గౌరవ సలహాదారుడిగా దామెర విద్యాసాగర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తమ్మడి మహేశ్, కార్యదర్శిగా హనుమాండ్లు, లక్ష్మీకాంత్, నాయిని కాంతయ్య, ఆర్గనైజర్‌గా కుక్కల రమేశ్, తమ్మడి మొండయ్య ఎన్నికయ్యారు.

కేసీఆర్‌ను పరామర్శించిన 'రసమయి'



తిమ్మాపూర్: హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కవ్వంపల్లిని సన్మానించిన నాయకులు


ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మయ్య ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబ సభ్యుడు ఎంపీటీసీ ఆకుల నర్సింగారావును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. వెంట మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, ఎంపీటీసీ ఎరవేని రామాంజనేయులు, కనుకం కుమార్, పాండ్రాల కనుకరాజేశం, నీరేటి మొగిలి, బాకారపు సమ్మయ్య, నరేండ్ల శ్రీనివాస్, బీరం మల్లేశం, గొండ శ్రీనివాస్, కిన్నెరు శ్రీనివాస్, సమ్మయ్య, ఎల్లయ్య, లసుమయ్య, రమేశ్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్: అల్గునూర్ మాజీ సర్పంచ్, డివిజన్ కాంగ్రెస్ నాయకుడు చిందం కిష్టయ్య తల్లి అంబవ్వ, పొరండ్ల సింగిల్ విండో చైర్మన్ ఎల్లాల వెంకటరమణారెడ్డి ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు.

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కవ్వంపల్లి సత్యనారాయణను మంగళవారం చొక్కారావుపల్లె, సాంబయ్యపల్లె, మైలారం పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సునీల్, సర్పంచులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ బాలయ్య, మల్లేశంగౌడ్, రమేశ్, యువజన నాయకులు పాల్గొన్నారు.

బస్సులో ప్రయాణించిన కవ్వంపల్లి సతీమణి


అనురాధకు స్వాగతం పలుకుతున్న రాము

తిమ్మాపూర్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా ఈ నెల 9వ తేదీ నుంచి ప్రవేశ పెట్టిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పేద, మధ్యతరగతి మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులకు ఉపయోగపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనురాధ అన్నారు. అనేక మందికి ఆర్థిక భారం తగ్గుతుందని, ఉచిత ప్రయాణంపై మహిళలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం హైదరాబాద్ నుంచి తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వరకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణించారు. అల్గునూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఆమెకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు


శ్రీమానసాదేవి ఆలయంలో మొక్కులు చెల్లిస్తున్న కరుణాకర్‌రెడ్డి

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందిన సందర్భంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి మంగళవారం ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించాడు. ఎన్నికల సమయంలో ముడుపు కట్టాడు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, సర్పంచ్ లావణ్య, ఖాసీంపేట గ్రామశాఖ అధ్యక్షుడు బొజ్జ తిరుపతి, లక్ష్మీపూర్ గ్రామ యూత్ అధ్యక్షుడు గంగాధర హరీశ్, ఎన్ఎస్‌యూ గ్రామ అధ్యక్షుడు చిలువేరు అనిల్‌రెడ్డి, నాయకులు ముక్కిస శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.